


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 94 | మంగళవారం 6 - 5 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 94 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 6 TUESDAY MAY 2025 PAGES : 8 Rs :2-00

## వైసీపీ ఓటమికి చాలా కారణాలు ఉన్నాయి: బొత్స సత్యనారాయణ



అమరావతి: గత ఎన్నికల్లో వైసీపీ ఓటమిపై ఆ పార్టీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు. కర్ణుడి చావుకు వంద కారణాలు ఉన్నట్టుగా... వైసీపీ ఓటమికి అనేక కారణాలు ఉన్నాయని చెప్పారు. అనకాపల్లి జిల్లాలో ఈరోజు వైసీపీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బొత్స, గుడివాడ్ అమర్ నాథ్, ధర్మశ్రీ, బూడి ముత్యాల నాయుడు, కన్నబాబు, వరుదు కల్యాణి, శోభ హైమావతి, బొడ్డేడ ప్రసాద్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బొత్స మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇదే సమయంలో ఆయన కూటమి ప్రభుత్వంపై విమర్శలు ఎక్కుపెట్టారు. కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలోనే రూ. 1.50 లక్షల కోట్లు అప్పు చేసిందని విమర్శించారు. మళ్లీ పెళ్లి అన్నట్టుగా అమరావతి పనులకు పునఃప్రారంభం చేశారని ఎద్దేవా చేశారు. అమరావతికి వచ్చిన మోదీ ఏం ఇచ్చారని ప్రశ్నించారు. కూటమి నేతల ప్రచార పిచ్చితో సింహాచలం ఆలయం వద్ద ఏడుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయని అన్నారు. ఈ మరణాలన్నీ ప్రభుత్వం హత్యలేనని చెప్పారు. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి కొత్తగా ఒక్క పెన్షన్ కూడా ఇవ్వలేదని మండిపడ్డారు.సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా జగన్ చూశారని బొత్స అన్నారు. చంద్రబాబు తప్పుడు హామీలతో ప్రజలను మోసం చేశారని విమర్శించారు. కూటమి 11 నెలల పాలనలో ప్రజలకు ఒరిగింది శూన్యమని అన్నారు. రాష్ట్రానికి ఏం మేలు జరిగిందో ప్రజలు గమనించాలని చెప్పారు. మూడు టీవీ ఛానళ్లు, మూడు పేపర్లతో చంద్రబాబు పబ్బం గడుపుకుంటున్నారని దుయ్యబట్టారు.

## ఈ సమస్యపై భారత్, శ్రీలంక ప్రభుత్వాలు సామరస్యంగా పరిష్కరించుకోవాలి: పవన్ కల్యాణ్



అమరావతి: బంగాళాఖాతంలో ఇటీవల తమిళనాడుకు చెందిన 24 మంది మత్స్యకారులు శ్రీలంక అధికారుల వల్ల ఇబ్బందులకు గురైన ఘటనలపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. నాగపట్నం జిల్లా మత్స్యకారులు గాయపడటం బాధాకరమని పేర్కొన్నారు. భారత్, శ్రీలంక మధ్య స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయని, తరచూ పునరావృతవ ఎవుతున్న ఈ తరహా ఘటనలను స్నేహపూర్వకంగా పరిష్కరించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ విషయంలో తక్షణం జోక్యం చేసుకోవాలని విదేశాంగ మంత్రిత్వ శాఖను కోరారు. ఇరు దేశాల ప్రభుత్వాలు నిర్మాణాత్మక చర్చలు జరిపి, మత్స్యకారుల భద్రతకు, గౌరవానికి భంగం కలగకుండా చూడాలని పవన్ కళ్యాణ్ విజ్ఞప్తి చేశారు. పవన్ చేసిన ఈ వ్యాఖ్యలపై ప్రకాశ్ రాజ్ విమర్శించడం, ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యలకు ఏపీ బీజేపీ నేత విష్ణువర్ధన్ రెడ్డి కౌంటర్ ఇవ్వడం తెలిసిందే.

**ఏపీకి అమరావతే ఏకైక, శాశ్వత రాజధాని**


ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అమరావతే ఏకైక, శాశ్వత రాజధానిగా నిలుస్తుందని పవన్ స్పష్టం చేశారు. ఇది కేవలం కాంక్రీట్ నిర్మాణాల సముదాయం కాదని, ప్రజాస్వామ్యానికి, జవాబుదారీతనానికి, న్యాయానికి ప్రతీకగా ఉంటుందని ఆయన అన్నారు. రాజధాని కోసం భూములిచ్చిన రైతుల త్యాగాలను కొనియాడుతూ, గత ప్రభుత్వ హయాంలో వారు ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తుచేసుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు సహకారంతో అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చిదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు. యువత ఉద్యోగాల కోసం ఇతర నగరాలకు వలస వెళ్లే అవసరం లేకుండా అమరావతే ఉపాధి అవకాశాల కేంద్రంగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు.గత ఐదేళ్లలో రాజధాని రైతులు తీవ్రంగా నష్టపోయారని పవన్ ఆవేదన వ్యక్తం చేశారు. 29 వేలకు పైగా రైతులు 34 వేల ఎకరాలకు పైగా భూములను త్యాగం చేస్తే, గత ప్రభుత్వం వారి త్యాగాలను అవమానించిందని మండిపడ్డారు. రైతులు రోడ్లపైకి వచ్చి ముళ్ల కంచెల మధ్య ఆందోళనలు చేయాల్సి వచ్చిందని, లాఠీ దెబ్బలు తిని, కేసులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. ఎంతోమంది రైతులు ఈ క్రమంలో ప్రాణాలు కోల్పోయారని విచారం వ్యక్తం చేశారు. ఆనాడు రైతులు పడ్డ కష్టాలను ప్రధాని దృష్టికి తీసుకెళతామని, అమరావతే రాజధానిగా ఉంటుందని తాను హామీ ఇచ్చానని, నేడు ఆ మాట నిలబెట్టుకుంటున్నామని పవన్ కళ్యాణ్ తెలిపారు.

# కశ్మీర్ లో పర్యాటకుల భద్రత కోరుతూ పిటిషన్... పబ్లిసిటీ కోసమే అంటూ కొట్టివేసిన సుప్రీంకోర్టు




న్యూఢిల్లీ జమ్మూకశ్మీర్ లో విహారయాత్రకు వచ్చే పర్యాటకులకు ఉగ్రవాద దాడుల నుంచి భద్రత కల్పించాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)పై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది కేవలం ప్రచారం కోసమే దాఖలు చేసిన పిటిషన్ అని, ఇందులో నిజమైన ప్రజా ప్రయోజనం ఏమాత్రం లేదని సర్వోన్నత న్యాయస్థానం నేడు వ్యాఖ్యానించింది. ఇలాంటి పిటిషన్లు భద్రతా దళాల స్థైర్యాన్ని దెబ్బతీస్తాయని హితవు పలికింది.జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. పిటిషనర్, న్యాయవాది అయిన విశాల్ తివారీని ఉద్దేశించి ధర్మాసనం తీవ్ర స్వరంతో స్పందించింది. "ఇలాంటి పిల్ ఎందుకు దాఖలు చేశారు? మీ అసలు ఉద్దేశం ఏమిటి? ఈ అంశంలో ఉన్న సున్నితత్వం మీకు అర్థం కావడం లేదా? ఈ పిటిషన్ దాఖలు చేసినందుకు మీకు భారీ జరిమానా విధించాల్సి వస్తుందని మేము భావిస్తున్నాము" అని జస్టిస్ సూర్య కాంత్ వ్యాఖ్యానించారు. దీనిపై పిటిషనర్ స్పందిస్తూ, జమ్మూ కశ్మీర్‌లో పర్యాటకులను లక్ష్యంగా చేసుకోవడం ఇదే మొదటిసారని, అందుకే వారి భద్రత కోసం ఆదేశాలు కోరుతున్నానని తెలిపారు.అయితే, ధర్మాసనం పిటిషనర్ వాదనతో ఏకీభవించలేదు. "పిటిషనర్ ఒకదాని తర్వాత ఒకటిగా ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేస్తున్నారని, వీటి వెనుక అసలు ప్రజా ప్రయోజనం కంటే ప్రచార ఆర్భాటమే ప్రధానంగా కనిపిస్తోందని" తమ ఉత్తర్వుల్లో పేర్కొంది.ఇటీవల జమ్మూ కశ్మీర్‌లోని పెహల్గామ్‌లో జరిగిన ఘోర ఉగ్రదాడిపై సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి పర్యవేక్షణలో న్యాయ విచారణ జరపాలని కోరుతూ దాఖలైన పిటిషన్లను కూడా సర్వోన్నత న్యాయస్థానం తిరస్కరించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో కూడా న్యాయస్థానం ఇలాంటి వ్యాజ్యాలపై అసంతృప్తి వ్యక్తం చేసింది. "ఇలాంటి పిల్‌లు దాఖలు చేసే ముందు బాధ్యతాయుతంగా వ్యవహరించండి. దేశం పట్ల మీకు కూడా కొంత బాధ్యత ఉంటుంది. ఈ విధంగా మీరు భద్రతా దళాల స్థైర్యాన్ని దెబ్బతీయాలనుకుంటున్నారా? ఉగ్రవాద దాడుల దర్యాప్తులో మాకు ఎప్పటి నుంచి నైపుణ్యం వచ్చింది? దళాల స్థైర్యాన్ని దెబ్బతీసే ఇలాంటి పిల్‌లు దాఖలు చేయవద్దు" అని ధర్మాసనం స్పష్టం చేసింది. న్యాయమూర్తులు ఉగ్రవాద కేసుల దర్యాప్తులో నిపుణులు కారని, ఇలాంటి సున్నితమైన విషయాల్లో పిటిషన్లు దాఖలు చేసేటప్పుడు బాధ్యత అవసరమని కోర్టు నొక్కి చెప్పింది.

## సింహాచలం దుర్ఘటన.. ప్రభుత్వానికి నివేదిక ఇచ్చిన త్రిసభ్య కమిషన్



అమరావతి: సింహాచలం గోడ దుర్ఘటనపై ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిషన్ తమ నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. ప్రాథమిక నివేదికను కమిషన్ ఛైర్మన్ సురేశ్‌కుమార్ సీఎం చంద్రబాబుకు అందించారు."తాత్కాలికంగా కట్టిన గోడకు పునాది కూడా లేదు. భారీ వర్షం వల్ల పెద్ద ఎత్తున నీరు, బురద చేరి గోడ కూలింది. గోడ దిగువకు నీరు వెళ్లేందుకు లీప్ హెూల్స్ కూడా లేవు. చందనోత్సవానికి వారం ముందు హడావిడిగా గోడ నిర్మించారు.ప్రసాద్ పథకంలో భాగంగా గోడకు అనుమతి ఇచ్చారు. డిజైన్, పునాది లేకుండానే గోడను కట్టేశారు. గోడ సామర్థ్యం, భక్తుల భద్రత గురించి తనిఖీలు చేయలేదు. విశాఖ సీపీ, సాక్షుల నుంచి వాంగ్మూలాలు నమోదు చేశాం.దుర్ఘటనకు ఆలయ ఈవో, ఇంజినీరింగ్ సిబ్బంది, పర్యాటకశాఖ అధికారులు, గుత్తేదారులే బాధ్యులు. వారిపై తీవ్ర చర్యలు తీసుకోవాలి"అని కమిషన్ తమ నివేదకలో పేర్కొంది. విశాఖలోని సింహాచలం దేవస్థానంలో గత నెల 30న అప్పన్న స్వామి నిజ రూప దర్శనం కోసం వేచిచూస్తున్న భక్తులపై గోడ కూలడంతో ఏడుగురు మృతి చెందిన విషయం తెలిసిందే. దానిపై రాష్ట్ర ప్రభుత్వం త్రిసభ్య కమిషన్‌ను నియమించింది.

## రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు: కొలుసు పార్థసారథి



అమరావతి: పింఛను పంపిణీలో అనేక జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఏపీ సమాచారశాఖ మంత్రి పార్థసారథి తెలిపారు. లబ్ధిదారులకు ఇబ్బంది లేకుండా పింఛను అందించే బాధ్యత అధికారులదేనని చెప్పారు. అమరావతిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాల పంపిణీలో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. అకాల వర్షాలు, పంట నష్టంపై సీఎం సమీక్ష నిర్వహించారని, కొన్ని చోట్ల ధాన్యం తడిసినట్లు కలెక్టర్లు సీఎం దృష్టికి తీసుకెళ్లారని చెప్పారు. "రంగు మారిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని సీఎం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఏ రైతూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ధాన్యం ఎలా ఉన్నా ప్రభుత్వమే వాటిని కొనుగోలు చేస్తుంది. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది"అని పార్థసారథి తెలిపారు.

## ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే రైతులు నష్టపోయారు: జగన్



అమరావతి: ఆంధ్రప్రదేశ్ లో కురుస్తున్న అకాల వర్షాలకు అన్నదాతలు తీవ్రంగా నష్టపోయారు. రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండడంతో చేతికి వచ్చిన పంట నీటిపాలైందని తీవ్ర ఆవేదన చెందుతున్నారు. పండ్ల తోటలకూ తీవ్ర నష్టం వాటిల్లింది. దీనిపై మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ స్పందించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే రైతులు నష్టపోయారని మండిపడ్డారు. వర్షాలపై ముందస్తు సమాచారం ఉన్నప్పటికీ ప్రభుత్వం సరైన చర్యలు చేపట్టలేదని, రైతులను గాలికి వదిలేసిందని విమర్శించారు.ధాన్యం సేకరించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఖరీఫ్‌లో వాతావరణం అనుకూలించక అంతంత మాత్రంగానే దిగుబడి రాగా.. గిట్టుబాటు ధర లభించక రైతులు నష్టపోయారని, ఇప్పుడు చేతికి వచ్చిన పంట నీటిపాలవడంతో నష్టాల్లో కూరుకుపోయారని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై వైసీపీ నేతలతో జగన్ తాడేపల్లి నుంచి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. పంట నష్టపోయిన రైతులను పరామర్శించాలని పార్టీ నేతలకు సూచించారు. పరిహారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని జగన్ నిర్ణయించారు.

రాయల్ జర్నలిజం
ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

# పిడుగుపాటుతో ఇద్దరు మృతి



రాయల్ జర్నలిజం,బాపట్ల,మే 05: ఉరుములు మెరుపులతో కురిసిన అకాల వర్షం, పిడుగుపాటుతో బాపట్ల జిల్లాలో ఇద్దరు మృతి చెందారని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. అకాల వర్షం తెచ్చిన నష్టంపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ముఖ్యమంత్రి సోమవారం వీక్షణ సమావేశం నిర్వహించారు. మరో రెండు రోజులు వాతావరణ పరిస్థితుల దృష్ట్యా అన్ని జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని సీఎం చెప్పారు. అధికారుల మధ్య కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా చూసుకోవాలన్నారు. ప్రతి ఏటా ఏర్పడే విపత్తుల సమయాన్ని పరిగణనలోకి తీసుకుని అధికారులుముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. ప్రాణ నష్టాన్ని పూర్తిగా అరికట్టడానికే ప్రవేశపెట్టిన వ్యవస్థను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అధికార యంత్రాంగం మానవతా దృక్పథంతో పనిచేయాలన్నారు. అనేక ప్రాంతాలలో విద్యుత్ పునరుద్ధరణ కార్యక్రమం సమర్థంగా చేపట్టారని ప్రశంసించారు. అకాల వర్షం ధాటికి జిల్లాలో ఆరు పశువులు మృతి చెందాయని జిల్లా కలెక్టర్ జె వెంకటమురళి సీఎంకు వివరించారు. కేవలం మూడు మండలాల్లో మాత్రమే 77 ఎం.ఎం. వర్షపాతం నమోయ్యిందని, మిగిలిన ప్రాంతాలలో వర్షం పడలేదన్నారు. వ్యవసాయ పంటలన్నిటికీ కోతలు పూర్తయ్యాయన్నారు. ఇప్పటివరకు ఉద్యాన పంటలకు ఎలాంటి నష్టం వాటిల్ల లేదన్నారు. వాతావరణ శాఖ నుంచి హెచ్చరిక రాగానే దిగువ స్థాయికి ఆ సమాచారాన్ని చేరవేశామన్నారు. మృతుల కుటుంబాలను పరామర్శించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిశీలన చేయాలని తహసిల్దార్లను ఆదేశించామన్నారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు లేకుండా అన్ని చర్యలు తీసుకున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.ఈ సమావేశంలో జిల్లా నుంచి జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, అనుబంధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి చెరువులు ఆక్రమణలకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలి

## బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి

రాయల్ జర్నలిజం,బాపట్ల,మే 05:జిల్లాలో సాగునీటి చెరువులను ఆక్రమణలకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సాగునీరు, త్రాగునీటి చెరువులు ఆక్రమణల గురైతున్నట్టు ప్రజా సమస్యల పరిష్కార వేదిక



కార్యక్రమాలో అర్జీలు పెద్ద ఎత్తున వస్తున్నాయని ఆయన అన్నారు. జిల్లాలో సాగునీటి త్రాగునీటి చెరువులు అన్యాక్రాంతం కాకుండా రెవెన్యూ, ఇరిగేషన్ , పంచాయ తీరాజ్ శాఖ అధికారు లు సర్వే శాఖ అధికారులు సంయుక్తంగా సర్వే చేపట్టి గ్రామ పెద్దల సమక్షంలో హద్దులు ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. చెరువులకు హద్దులు నిర్ణయించిన తర్వాత బయో ఫెన్సింగ్ ఏర్పాటు చేయడానికి జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టాలని ఆయన చెప్పారు. జిల్లాలో వ్యవసాయ సీజన్ ముగిసినందున రైతుల నుండి నీటి పన్ను వసూలు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నీటి పన్ను వారం రోజుల్లో నూరు శాతం వసూలు చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లాలో గృహ నిర్మాణశాఖ ద్వారా గృహాలు నిర్మించుకునే లబ్ధిదారులకు పొజిషన్ సర్టిఫికెట్, కులము, ఆదాయము సర్టిఫికెట్లను తహసీల్దార్లు, వెంటనే ఇవ్వాలని ఆయన చెప్పారు. జిల్లాలో పి4 పథకాన్ని అమలు చేయడానికి ప్రతి మండలానికి 200 మంది మార్గ దర్శకులను ఎంపిక చేయాలని ఆయన అధికారులకు చెప్పారు. మున్సిపాలి టీల్లో 500వంతున ఎంపిక చేయాలని ఆయన సూచించారు. బంగారు కుటుంబాలను10 చొప్పున అధికారులు దత్తత చేసుకోవాలని



ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విజయమ్మ , జిల్లామహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి రాధామాధవి,జిల్లా రవాణాశాఖ అధికారి పరంధామరెడ్డి, గృహ నిర్మాణ శాఖ అధికారి వెంకటేశ్వర్రావు, జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలు పునరావృతం కాకుండా శాశ్విత పరిష్కారం చూపాలి: బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి



రాయల్ జర్నలిజం,బాపట్ల,మే 05: పీజీ ఆర్ఎస్ కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలను నిర్ణీత గడువు లోపు చట్ట పరిధిలో విచారించి పరిష్కరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు.జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు వారి సమస్యలను జిల్లా ఎస్పీకి స్వయంగా విన్నవించుకున్నారు. అర్జీదా రుల సమస్యలను కులంకషంగా విని వారు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలిం చారు. చట్ట పరిధిలో విచారించి అర్జీలను నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారు లను ఆదేశించారు. అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీల పరిష్కారానికి తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీస్ ప్రధాన కార్యాల యానికి పంపాలని అధికారులను ఆదేశించారు. ఈరోజు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కుటుంబ కలహాలు, ఆస్తి తగాదాలు, అత్తారింటి వేధింపులు, భూ వివాదాలు ఇతర పలు సమస్యల పరిష్కారం కోసం 51 మంది ఫిర్యాదుదారులు తమ అర్జీలను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర,



పి జి ఆర్ ఎస్ సెల్ ఎస్సై, ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ సైనికులు గునుకుల శ్రీనివాస రావుకి ఘన నివాళులు

రాయల్ జర్నలిజం,బాపట్ల,మే 05: బాపట్ల పట్టణంలోని బెస్తవారిపేట నివాసి నివాసి మాజీ సైనికులు గునుకుల శ్రీనివాస రావు కి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యుల ను రాష్ట్ర త్రి దళ ఎక్స్ సర్వీసెస్ లీగ్ అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస వర ప్రసాద్ ధైర్యపరచారు. తదుపరి ప్రక్రియ ను వారికి వివరించి రాష్ట్ర త్రి దళ ఎక్స్ సర్వీసెస్ లీగ్ ఎల్లప్పుడూ మాజీ సైనికులకు వారి కుటుంబ స్తులకు తోడుగా ఉంటుందని తెలియజేశారు. పెన్షన్, ఆరోగ్య, పిల్లల విద్య మొదలైన విషయాల కు చెందిన సేవ లు మన ముఖ్యాలయం నుండి నిరంతరం అందించబడతాయని దైవాధీనం చొప్పున జరిగే విషయాలకు మనం తలవంచకతప్పద ని ఓదార్చారు. గునుకుల శ్రీనివాస రావు అందించిన దేశ సేవలను కొనియాడుతూ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర లీగ్ ముఖ్య కార్యదర్శి కాగిత మాణిక్యరావు, రాష్ట్ర లీగ్ కోశాధికారి షేక్ కాలేషా బాపట్ల జిల్లా లీగ్ ముఖ్య కార్యదర్శి వెలిచెర్ల వంశీ కృష్ణ, సభ్యులు వసంతరావు, బత్తుల శివ నాగరాజు, శివ కుమార్, నాగార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీ ఓటమికి చాలా కారణాలు ఉన్నాయి: బొత్స సత్యనారాయణ

అమరావతి: గత ఎన్నికల్లో వైసీపీ ఓటమిపై ఆ పార్టీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు. కర్ణుడి చావుకు వంద కారణాలు ఉన్నట్టుగా... వైసీపీ ఓటమికి అనేక కారణాలు ఉన్నాయని చెప్పారు. అనకాపల్లి జిల్లాలో ఈరోజు వైసీపీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బొత్స, గుడివాడ్ అమర్ నాథ్, ధర్మశ్రీ, బూడి ముత్యాల నాయుడు, కన్నబాబు, వరుదు కల్యాణి, శోభ హైమావతి, బొడ్డేడ ప్రసాద్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బొత్స మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇదే సమయంలో ఆయన కూటమి ప్రభుత్వంపై విమర్శలు ఎక్కుపెట్టా రు. కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలోనే రూ. 1.50 లక్షల కోట్లు అప్పు చేసిందని విమర్శించారు. మళ్లీ పెళ్లి అన్నట్టుగా అమరావతి పనులకు పునఃప్రారంభం చేశారని ఎద్దేవా చేశారు.అమరావతికి వచ్చిన మోదీ ఏం ఇచ్చారని ప్రశ్నించారు. కూటమి నేతల ప్రచార పిచ్చితో సింహాచలం ఆలయం వద్ద ఏడుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయని అన్నారు. ఈ మరణాలన్నీ ప్రభుత్వం హత్యలేనని చెప్పారు.

# ఉచిత మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు




రాయల్ జర్నలిజం,బాపట్ల,మే 05:బాపట్ల జిల్లా నలుమూలల నుంచి వచ్చే ప్రజలకు వేసవి కాలం కావడంతో ఉచిత మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశామని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ గౌరవ అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు అన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సందర్భంగా ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వేజండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ వేసవిలో పెరిగిన ఎండల తీవ్రత దృష్ట్యా జిల్లా లో



నలుమూలల నుంచి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఉచిత మజ్జిగ చలివేంద్రం పంపిణీ ఏర్పాటు చేశామన్నారు. వేసవికాలం మూడు నెలల పాటు ప్రతి సోమవారం కలెక్టరేట్ కార్యాలయం నందు మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. అనంతరం కార్యదర్శి బత్తుల సురేష్ మాట్లాడుతూ వేసవికాలంలో మజ్జిగ మహాపానీయం అని ఆరోగ్యానికి మంచిది అని అన్నారు. ఎండ దెబ్బ నుంచి ఉపశమనం పొందటానికి ఎంతగానో ఉపయోగపడటమే కాకుండా ఆరోగ్యానికి మేలు చేస్తుంది అని తెలిపారు. కార్యక్రమంలో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలు భాగంగా సూర్య ప్రభ వాహనం పై భావన్నారాయణ స్వామి



రాయల్ జర్నలిజం,బాపట్ల,మే 05: శ్రీ సుందరవల్లి రాజ్యలక్ష్మి సమేత క్షీర భావనారాయణ స్వామి వారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని గత రెండు రోజులుగా అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం స్వామివారి కి సూర్యప్రభ అలంకారం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా 1432 నవాహిక బ్రహ్మోత్సవం ములను కన్నుల విందుగా జరుగుతున్నాయి. ఈ నెల 11 వ తేదీ స్వామి వారి కళ్యాణ మహోత్సవం ఉంటుంద ని భక్తులు వేలాదిగా పాల్గొనాలని అభివృద్ధి కమిటీ కోరారు.12 వ తేదీ దివ్య రథోత్సవం కార్యక్రమం నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ నెల 19 వ తేదీ వరకు కార్యక్రమాలు ఉంటాయని దేవాదాయ శాఖ అధికారి వెంకటేశ్వర్లు వివరించారు. వేలాదిగా భక్తులు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం స్వామివారిని సూర్యప్రభ వాహనం లో పట్టణంలోని పుర వీధుల్లో ఊరేగించారు.

# కనీస వేతన బోర్డును తక్షణమే నియమించాలి



నెలకు కనీసం 35 వేల రూపాయలు అవసరమని ఏఐటియుసి జాతీయస్థాయి వర్క్ షాప్ నిర్ధారించిందని, ఈ కనీస వేతనం అమలకు రాష్ట్రవ్యాప్తంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన జరుగుతున్నాయని ఆయన అన్నారు. కనీస వేతనం 35 వేల

కాకినాడ(రాయల్ జర్నలిజం,)మే 5 : ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం ఉదయం కాకినాడ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగే గ్రీవెన్స్ సెల్ లో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, నగర కార్యదర్శి అన్నవరం, శ్రీనివాస్, సూరిబాబు తదితరులు ఆధ్వర్యంలో డి.ఆర్.ఓ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. తోకల ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కనీస వేతనాలు 35 వేల రూపాయలు మంజూరు చేయాలని, కనీస వేతన బోర్డును తక్షణమే నియమించాలని ప్రసాద్ అన్నారు. రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర ధరలు అనుగుణంగా విద్య, వైద్యశాస్త్ర సాంకేతిక అభివృద్ధిలో పెరుగుతున్న అవసరాలు, ఇంటి అద్దెలు తదితర అవసరాలకు అనుగుణంగా ఒక కుటుంబ గౌరవప్రదంగా జీవించాలంటే

రూపాయల అమలు చేసేవరకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని, వినిమయ ధరల సూచన మేరకు కరువు భత్యం ఇవ్వాలని, ఆంధ్రప్రదేశ్లో కనీస వేతనాలు బోర్డును తక్షణమే నియమించాలని, కార్మిక సంఘాలతో సంప్రదింపులు జరిపి కనీస వేతనాలు తక్షణమే 1ప్రకటించాలని, కార్మిక శాఖ ఎన్ఫోర్స్మెంట్ యంత్రాంగాన్ని పటిష్టవంతంగావించి కనీస వేతన చట్టాలు అమలకు భరోసా కల్పించాలని, అనేక రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో 12 మాసాలకు పైగా వేతనాలు చెల్లింపులు బకాయిలు పెట్టారని, వేతన బకాయిలన్నిటిని తక్షణమే చెల్లించాలని, కార్మికుల జీతాలకు ప్రతినెలా ఒకటో తేదీన చెల్లించాలని, కార్మికుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేందుకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఈ పోరాటలు కొనసాగుతుందని ఆయన అన్నారు. దీనిలో సతీష్, శేఖర్, శ్రీనివాస్, నాని, కుమార్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రూ.11.5 కోట్లతో ద్రాక్షారామంలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు

## కోనసీమ జిల్లాలో తొలి ఎమ్మెస్ ఎంఈ పార్క్ కు శ్రీకారం: రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్



రామచంద్రపురం, (రాయల్ జర్నలిజం,)మే 5 : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజలకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గొప్ప శుభవార్త చెప్పారు. రామచంద్రపురం మండలం ద్రాక్షారామం గ్రామంలో రూ. 11.5 కోట్లతో 4 ఎకరాలు స్థలంలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేయఉన్నట్టు మంత్రి తెలిపారు. సోమవారం ఆయన రామచంద్రపురంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న సూక్ష్మ,చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ( ఎం ఎస్ ఎం ఈ )ల ఏర్పాటుకు ఊతమిస్తూ కూటమి ప్రభుత్వం నిధులను మంజూరు చేసిందన్నారు. ద్రాక్షారామం సమీపంలోని ఆదివారంపేట రోడ్డు గురుకుల పాఠశాల వద్ద ఈ పార్కు నిర్మాణం చేస్తామన్నారు.అలాగే రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లోనూ ఇండస్ట్రియల్ పార్కుల ఏర్పాటు చేస్తున్నామన్నారు. 2027- 28 నాటికి 15 వేల ఎమ్మెస్ ఎం ఇ యూనిట్లు నెలకొల్పే లక్ష్యమని,వీటి ద్వారా సుమారు 2 లక్షల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. నిరుద్యోగ నిర్మూలన కోసం ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఇండస్ట్రియల్ పార్కులకు రూపకల్పన చేసిందన్నారు. అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం మే- డే రోజున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 10 నియోజకవర్గాల్లో 30 ఎమ్మెస్ ఎంఈ పార్కులకు వర్చువల్ గా శంకుస్థాపన చేసినట్టు తెలిపారు.తన సొంత నియోజకవర్గం రామచంద్రపురంలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు ద్వారా అనేక మందికి ఉద్యోగ,ఉపాధి దొరుకుతుందన్నారు. తన నియోజకవర్గ పరిధిలో 40 సంవత్సరాలు లోపు, భర్తలను కోల్పోయిన వితంతువులు 160 మంది వరకూ ఉన్నారని, తొలి ప్రాధాన్యతలో వారికి అవకాశం ఇస్తామని ప్రకటించారు.రాష్ట్రంలో ప్రతి ఇంటికి ఒక పారిశ్రామికవేత్త, ముఖ్యంగా మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయడమే కూటమి ప్రభుత్వా లక్ష్యంగా ముందుకెళుతున్నామన్నారు.ఇండస్ట్రియల్ పార్కులో మహిళలు సూక్ష్మ,చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుకు ఉత్సాహంతో ముందుకు వస్తే అండగా ఉండి చేయూత నందిస్తామని భరోసా ఇచ్చారు. ఇప్పటికే పార్కుకు అవసరమైన స్థలం సిద్ధంగా ఉందని, త్వరలోనే ఇండస్ట్రియల్ పార్కు సిద్ధం చేసి పరిశ్రమలు ప్రారంభించుకునేలా మౌలిక సదుపాయాల చర్యలు చేపట్టామన్నారు. ప్లగ్ అండ్ ప్లే విధానంలో మౌలిక సదుపాయాల కల్పన చేసి, పరిశ్రమల ఏర్పాటు సుగమం చేస్తామని పేర్కొన్నారు. ఏదో ఒక పరిశ్రమ పెట్టాలని ఆలోచన ఉన్నవారు ముందుకు వస్తే బ్యాంకు రుణాలు మంజూరు చేసేలా వారికి సహకరిస్తామన్నారు. ఎమ్మెస్ ఎం ఇ ఇండస్ట్రియల్ పార్కులతో పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు సృష్టిస్తామన్నారు.రద్దీగా ప్రాంతాల్లో మహిళలకు 8 చోట్ల టీ స్టాల్ ఏర్పాటు చేసి,జీవనోపాధి పొందేలా చర్యల తీసుకున్నామన్నారు. ఇండస్ట్రియల్ పార్కు నిర్మాణంతో డాక్టర్. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెందడంతో పాటు,వేలాది మంది జీవనోపాధి పొందుతారని మంత్రి వాసంశెట్టి సుభాష్ వెల్లడించారు.

# చేతుల పరిశుభ్రత పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ చూపాలి: డా అడ్డాల



కాకినాడ (రాయల్ జర్నలిజం,)మే 5 : స్థానిక రమణయ్యపేట వద్ద ఉన్న అడబాల ట్రస్ట్ కార్యలయం లో కాకినాడ ఐడిఎ సభ్యుల చే ప్రపంచ చేతి శుభ్రత దినోత్సవం సంధర్భంగా విద్యార్థుల కు మహిళల కు చేతుల శుభ్రతా పద్ధతుల పట్ల అవగాహన కల్పించారు. ఈ సంధర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ"సరైన చేతుల పరిశుభ్రతను ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరం మే 5న ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవాన్ని జరుపుకుంటారని,మనం చేసే ప్రతీ పని కి మన చేతులను ఉపయోగిస్తామని - తినడం, వంట చేయడం, శుభ్రం చేయడం, ఫోన్‌లను ఉపయోగిం చడం వంటి పనుల వలన మన చేతులు లక్షలాది క్రిములను తీసుకుంటాయని అన్నారు.చేతులు కడుక్కోవడం గురించి ప్రజలకు అవగాహన కల్పించడం వలనఅతిసారం మరియు జీర్ణశయాంతర ఇన్ఫెక్షన్లు వంటి వ్యాధుల వ్యాప్తిని నిరోధించవచ్చని అన్నారు.అనంతరం చేతులను ఎలా శుభ్రం చేసుకోవాలో చేసి చూపించారు. చేతుల ప్రతి భాగాన్ని అనగా అరచేతులు, వేళ్లు, బొటనవేళ్లు, గోళ్లు మరియు మణికట్టులను - పూర్తిగా శుభ్రం చేయడానికి 7 దశల చేతి పరిశుభ్రతను అనుసరించాలని,20-30 సెకన్ల పాటు స్క్రబ్ చేయాలని, సూక్ష్మక్రిములు, ధూళి మరియు సంభావ్య వైరస్‌లను సమర్థవంతంగా తొలగించడానికి కనీసం 20 సెకన్ల పాటు మీ చేతులను స్క్రబ్ చేయాలని కోరారు.అడబాల రత్న ప్రసాద్ మాట్లాడుతూ"మనంచేతులు సరిగ్గా కడుక్కోవడం ఎంత ముఖ్యమో ప్రజలకు గుర్తు చేయడానికి ఈ రోజు ఒక ప్రపంచవ్యాప్త ప్రచారం అని, క్రిములు, వైరస్‌లు మరియు ఇన్‌ఫెక్షన్ల వ్యాప్తిని ఆపడానికి మన వద్ద ఉన్న ఉత్తమ సాధనాలు శుభ్రమైన చేతులే అని అన్నారు.ఈ కార్యక్రమం లో రెడ్డం రాజా, నిమ్మకాయల వెంకటేశ్వర రావు, మహిళలు ,విద్యార్థులు ,పాల్గొన్నారు.




# పాఠశాల విద్యార్థులకు కథలు వ్రాయడం పై శిక్షణ



కాకినాడ(రాయల్ జర్నలిజం,)మే 5 : తూర్పుగోదావరి జిల్లా గ్రంధాలయ సంస్థ ఆధ్వర్యంలోని కాకినాడ వివేకానంద పార్క్ లో గల గాంధీ నగర్ శాఖా గ్రంధాలయంలో వేసవి శిక్షణ తరగతులలో భాగంగా సోమవారం నాడు పాఠశాల విద్యార్థులకు కథలో రాయడంపై శిక్షణ లైబ్రేరియన్ ములంపాక శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో విద్యార్థులతో హితోపదేశ కథలు, పోరు నష్టం తదితర నీతి కథలను వ్రాయించడం జరిగింది.అనంతరం విద్యార్థులు చిత్రలేఖనంపై మెలకువలను డ్రాయింగ్ ఉపాధ్యాయులు టి జయ రామ్ నేర్పించగా ఉత్సాహంగా నేర్చుకొన్నారు పాఠకులు విద్యార్థులు పాల్గొన్నారు

# బాక్సర్ పిల్లి మణికంఠ ప్రవీణ్‌కు సన్మానం




తాళ్లరేవు (రాయల్ జర్నలిజం,)మే 5 : తాళ్లరేవు మండలం పి.మల్లవరం పంచాయతీ శివారు గ్రాంట్ గ్రామానికి చెందిన పిల్లి లోవరాజు, నాగలక్ష్మి ల కుమారుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరుపున ఉత్తర ప్రదేశ్ లో జరిగిన అండర్ 19 బాక్సింగ్ పోటీల్లో పాల్గొని రెండు రౌండ్లు గెలుపు సాధించి గ్రాంట్ గ్రామం వచ్చిన సందర్భంగా గ్రామస్తులు చిరు సత్కారం చేశారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ పంపన రామకృష్ణ, ధూళిపూడి వెంకటరమణ, కుడిపూడి శ్రీమన్నారాయణ, కాశి రవీంద్ర, రాయుడు సింహాచలం, సూరంపూడి శ్రీను, మేడిశెట్టి శ్రీను, అర్జునరావు, ఏడుకొండలు, వీరనాగు, బాదం సత్యనారాయణ, రాయుడు వీర్రాజు, పితాని ప్రహ్లాదుడు, పితాని సత్తిబాబు, నూకరాజు, సూరంపూడి నాగు, శంకరుడు, గంజా శ్రీను, గుత్తుల రామకృష్ణ అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు, ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో మా గ్రామం నుంచి పాల్గొన్న మణికంఠ భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయికి ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రాతినిధ్యం వహించాలని దీవించారు,

# కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయం..

## రూ.10 లక్షల ప్రమాద బీమా చెక్కులను పంపిణీ చేసిన "పిల్లి" దంపతులు

కాకినాడ రూరల్: (రాయల్ జర్నలిజం,)మే 5 : దేశంలో ఏ పార్టీకి లేని కార్యకర్తల బలం తెలుగుదేశానికి ఉందని, కార్యకర్తల సంక్షేమానికి టీడీపీ ఎప్పుడూ పెద్దపీట వేస్తుందని కో ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే "పిల్లి" దంపతులు పేర్కొన్నారు.వలసపాకలలోని తమ నివాసం వద్ద ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన ఇరువురి వ్యక్తుల కుటుంబాలకు రూ.10 లక్షల చెక్కులను కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి,మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి దంపతులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కాకినాడ రూరల్, స్వామి నగర్ కు చెందిన పచ్చికూర దేవి,నడకుదురు గ్రామానికి చెందిన వనుము కోటేశ్వరరావు కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమ నిధి ద్వారా మంజూరైన చెరో రూ.5 లక్షల రూపాయల చెక్కును ఇరువురి కుటుంబ సభ్యులకు అందించడం జరిగిందని అన్నారు.కార్యకర్తల సంక్షేమ నిధి సమన్వయకర్తగా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టాక కార్యకర్తలకు విద్య, ఉద్యోగ, వైద్య సహాయం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అద్భుత పాలనకు ప్రజలు మెచ్చి ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ శాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సారథ్యంలో2024 ఏడాది అక్టోబర్ 26న ప్రారంభమైన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రికార్డు స్థాయిలో కోటి మంది కి పైగా సభ్యత్వం తీసుకున్నారన్నారు.అలా తీసుకున్న సభ్యత్వం వలనే నేడు నియోజక వర్గంలో బాధిత కుటుంబాలకు పార్టీ ఆసరాగా నిలబడి ఒక్కొక్కరికి రూ.5లక్షలు ఆర్థిక సాయం అందించిందన్నారు. సభ్యత్వం పొందినకార్యకర్తలు ఏదైనా ప్రమాదంలో మరణించినప్పుడు రూ.5లక్షలు , ప్రమాదవశాత్తు పాక్షికంగా



దెబ్బతింటే రూ.2లక్షలు పార్టీ ద్వారా సాయం అందుతుందన్నారు.సభ్యత్వం పొందినకార్యకర్తలు ఎవరైనా ప్రమాదవశాత్తు మృతి చెందిన , గాయపడినా వారి వివరాలను తమకు గానీ కేంద్ర పార్టీ కార్యాలయం కి గానీ సమాచారం ఇవ్వాలని,తదుపరి ప్రమాదం జరిగిన 15రోజుల్లోపు సంబంధిత పత్రాలు అందిస్తే వారికి బీమా మంజూరుకి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి కొండా వినాయక్, గ్రామ కమిటీ అధ్యక్షులు జయేంద్ర బాబు,మట్టా రాము,తెలుగుదేశం పార్టీ నాయకులు యాసలపు విష్ణు,పాపారావు శ్రీను, జి శ్రీనివాసు, ముసలయ్య, దల్లి రెడ్డి రాము, నరసింహమూర్తి, సత్తిబాబు, వీరబాబు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో విద్యార్థులకు బిగ్ రిలీఫ్..! మరో మాట నిలబెట్టుకున్న నారా లోకేష్..!



అమరావతి :ఏపీలో గత ఎన్నికల సమయంలో కూటమి పార్టీల తరపున టీడీపీ నేత నారా లోకేష్ విద్యార్థులకు, వారి తల్లితండ్రులకు ఓ కీలక హామీ ఇచ్చారు. దాన్ని ఇప్పుడు నిలబెట్టుకుంటున్నారు. వచ్చే నెలలో కొత్త విద్యాసంవత్సరం మొదలుకాబోతున్న నేపథ్యంలో విద్యార్థులపై ఓ భారాన్ని తగ్గిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అంతే కాదు దీన్ని అమల్లో కూడా పెట్టేసింది. దీంతో కొత్త విద్యాసంవత్సరంలో విద్యార్థులు సంతోషంగా స్కూళ్లకు పరుగులు తీయబోతున్నారు.రాష్ట్రంలో గత ఎన్నికల సమయంలో విద్యార్థుల స్కూలు బ్యాగ్ ల భారాన్ని తగ్గిస్తానని నారా లోకేష్ హామీ ఇచ్చారు. సాధారణంగా ఎన్నికల సమయంలో రాజకీయ నేతలు ఇలాంటి హామీలు ఇవ్వడం మామూలే అని అంతా భావించారు. అధికారంలోకి వచ్చాక గతేడాది దీనిపై వెంటనే చర్యలు తీసుకోవడం సాధ్యం కాలేదు. దీంతో ఇప్పుడు కొత్త విద్యాసంవత్సరం నుంచి విద్యార్దులపై పుస్తకాల భారాన్ని తగ్గించేలా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇది అమల్లోకి కూడా వచ్చేసింది.ప్రభుత్వ నిర్ణయం ప్రకారం 1,2 తరగతుల విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్, మ్యాథ్స్ కలిపి ఒక పుస్తకంగా, వాటి వర్క్ బుక్ లు కలిపి మరో పుస్తకంగా తయారు చేశారు. దీంతో ఈ రెండు తరగతుల విద్యార్థులు కేవలం రెండు పుస్తకాలను తీసుకెళ్తే సరిపోతుంది. అలాగే 3,4,5 తరగతుల విద్యార్థులకు గతంలో నాలుగు బుక్స్, నాలుగు వర్క్ బుక్ లు ఉండేవి. ఇప్పుడు వాటిని కుదించారు. కొత్త విధానంలో తెలుగుఇంగ్లీష్ ఒక పుస్తకంలో, మ్యాథ్స్-ఈవీస్ మరో పుస్తకంలో ఉండేలా తయారు చేశారు. వీటి వర్క్ బుక్ లనూ ఇదే విధానంలో ముద్రించారు. దీంతో ఈ మూడు క్లాస్ ల విద్యార్థులూ 4 పుస్తకాలు మాత్రమే తీసుకెళ్లనున్నారు.వాస్తవానికి దశాబ్దాలుగా ప్రభుత్వాలు మారుతున్నా విద్యార్థులపై పుస్తకాల భారం తగ్గించేందుకు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. కానీ ఈసారి మాత్రం నారా లోకేష్ ఓ స్పష్టమైన మార్పు తెచ్చారు. దీంతో విద్యార్దులపై పుస్తకాల భారం సగానికి సగం తగ్గిపోయింది. సెమిస్టర్ విధానం వల్ల కొంత, పుస్తకాలు కలిపేయడం వల్ల మరికొంత భారం తగ్గింది. దీంతో కొత్త విద్యాసంవత్సరంలో విద్యార్థులకు భారీ ఊరట దక్కినట్లయింది.

# భార్య ముక్కు బాగుందని కొరికి తిన్న భర్త.. ఇదేం పిచ్చి బాబు !



న్యూఢిల్లీ : పిచ్చి పరాకాష్టకి చేరడం అంటే ఇదేనేమో అనే సందేహం ఖచ్చితంగా ఇప్పుడు చదవబోయే వార్త విషయంలో నిజం అనిపిస్తుంది. రీసెంట్ గానే భార్యని చంపి ముక్కలుగా నరికి, పొడి చేసి .. చెరువులో కలిపేశాడు ఓ భర్త ఈ ఘటన తెలంగాణలోని మీర్ పేట్ లో చోటు చేసుకోగా దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అయితే ఆ తరహా ఘటనలను మనిషి మృగం లాగా మారాడు అని వర్ణించడానికి ఉదాహరణలు అయితే.. భార్య అందంగా ఉందని ఓ భర్త చేసిన పని సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.భార్య అందంగా ఉండాలని ఏ భర్తకి అయిన అనిపిస్తుంది. భార్య అందంగా ఉండే ఆనంద పడడం సహజమే కానీ.. భార్య ముక్కు అందంగా ఉందని కొరుక్కుని తిన్నాడో భర్త ఈ దారుణమైన ఘటన బెంగాల్‌లోని నదియా జిల్లాలో చోటుచేసుకుంది. ఈ ఊహించని ఘటన ఇప్పుడు దేశవ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. ఇదేం పిచ్చి అంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే...శాంతీపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బేర్వారా ప్రాంతంలో బాపన్ షేక్, మధు ఖాతూన్ దంపతులు నివాసం ఉంటున్నారు. అయితే, ఈ నెల 2న తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో బాపన్ షేక్ ఇంట్లో మధు ఖాతూన్ గట్టిగా కేకలు వేయడం స్థానికులు గమనించారు. దీంతో చుట్టుపక్కల వారు ఇతి వద్దకు వెళ్లి పరిశీలించగా.. ఇంట్లో నుంచి గట్టిగా ఏడుస్తూ బయటకు వచ్చినంది. ఆమె ముక్కు నుంచి తీవ్రరక్తస్రావం కావడంతో ఆమెకు ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు.ఏం జరిగిందని విచారించగా.. ర్త తన ముక్కును కొరుక్కుతిన్నాడని ఆమె చెప్పడంతో వారంతా ఖంగుతిన్నారు. అవకాశం దొరికితే నీ ముక్కును కొరికి తినేస్తానని భర్త అనేవాడని.. చివరకు అన్నంత పని చేశాడని కన్నీటి పర్యంతం అయ్యింది. ఈ ఘటన స్థానికంగా కలకలం సృష్టించింది. ఈ దారుణంపై తన తల్లితో కలిసి మధు ఖాతూన్ శాంతీపూర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విషయం బయటకు వచ్చింది. దీంతో ఆమె భర్తను అరెస్ట్ చేసినట్టు సమాచారం.

# జగన్‌కు కొత్త పేరు పెట్టిన కూటమి నేతలు..!అంతా ఇదే చర్చ.. !



అమరావతి : కూటమి వర్సెస్ వైసీపీ గా సాగిపోతున్న ఏపీ రాజకీయాల్లో మరో సంచలనం. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ అంటేనే గిట్టని కూటమి పార్టీల నాయకులు ఈ మధ్య ఆయన్ను మరో కొత్త పేరుతో పిలుస్తున్నారు. కూటమి పార్టీల మంత్రులు, ఎమ్మెల్యేలు పలు చోట్ల ప్రెస్ మీట్లు పెడుతున్నప్పుడు, మీడియాతో మాట్లాడుతున్నప్పుడు పదే పదే ఈ పేరును ప్రస్తావిస్తున్నారు. తద్వారా జగన్ తీరును ప్రజల్లో ఎండగట్టేందుకు ప్రయత్నిస్తున్నారు.ఈ మధ్య ఏపీలో ఎక్కడ చూసినా కూటమి పార్టీలైన టీడీపీ, జనసేన, బీజేపీ ప్రజాప్రతినిధులు వైఎస్ జగన్ ను వర్క్ ఫ్రమ్ బెంగళూరు అనే కొత్త పేరుతో పిలుస్తున్నారు. సాధారణంగా వర్క్ ఫ్రమ్ హోం అనే పేరు ప్రచారంలో ఉంది. దీన్ని కాస్త మార్చి వర్క్ ఫ్రమ్ బెంగళూరు పేరుతో జగన్ ను వీరు ట్రోల్ చేస్తున్నారు. సోషల్ మీడియాతో పాటు తమ ప్రెస్ మీట్లలో సైతం జగన్ ను విమర్శించాల్సి వచ్చినప్పుడు ఈ కొత్త పేరుతో వారు సంబోధిస్తున్నారు.ప్రతీ వారం జగన్ బెంగళూరుకు వెళ్లడం పరిపాటిగా మారిపోయింది. వారంలో సోమవారం బెంగళూరు నుంచి అమరావతికి వచ్చే వైఎస్ జగన్ తిరిగి గురువారం సాయంత్రానికి బెంగళూరుకు తిరిగి వెళ్లిపోతున్నారు. తిరిగి శుక్రవారం, శనివారం, ఆదివారం అక్కడే ఉండిపోయి సోమవారం తిరిగి వస్తున్నారు. దీంతో కూటమి పార్టీల నేతలంతా ఇప్పుడు జగన్ ను వర్క్ ఫ్రమ్ బెంగళూరుగా అభివర్ణిస్తున్నారు. అయితే ఈ కొత్త పేరు కూటమిలో ఎవరు కనిపెట్టారనే క్లారిటీ లేకపోయినా నాయకులంతా వరుసగా వాడిపారేస్తున్నారు. దీనిపై వైసీపీ వర్గాలు మాత్రం ఇప్పటివరకూ కౌంటర్ ఇవ్వలేదు.గతంలో టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ కళ్యాణ్ విపక్షంగా ఉండగా ఇలాగే హైదరాబాద్ లో ఎక్కువగా ఉండిపోయేవారు. అప్పట్లో వీరు రాష్ట్రానికి గెస్ట్ లుకా వచ్చి వెళ్లిపోతున్నారంటూ వైసీపీ విమర్శలు గుప్పించేది. ఆ తర్వాత ఎన్నికలు సమీపించాక చంద్రబాబు, పవన్ రాష్ట్రంలోనే ఉండి ప్రచారం చేశారు. ఇప్పుడు వీరి తరహాలోనే జగన్ బెంగళూరుకు వెళ్లిపోతుండటంతో ఆయన్ను వర్క్ ఫ్రమ్ బెంగళూరు పేరుతో వీరు ట్రోల్ చేస్తున్నట్లు తెలుస్తోంది.

# కులగణనపై సుప్రీంలో అఫిడవిట్.. బీజేపీ సర్కార్ యూటర్న్..



న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా కులగణన విషయంలో బిజెపి, కాంగ్రెస్ ల మధ్య క్రెడిట్ వార్ కొనసాగుతుంది. కుల గణన చేపడుతున్న ఘనత మాదంటే మాది అంటూ రెండు పార్టీలు ప్రచ్ఛన్న సమరానికి శ్రీకారం చుట్టాయి. తాజాగా దేశంలో జనాభా లెక్కలతో పాటు, కులగణన చేపడుతున్నట్లు కేంద్రంలోని బిజెపి సర్కారు ప్రకటించడంతో మోడీ సర్కార్ యూటర్న్ పాలిటిక్స్ పైన కాంగ్రెస్ ఆధారాలతో మరోమారు టార్గెట్ చేసింది.

కుల గణనపైన మోదీ సర్కార్ యూటర్న్

కుల గణన అంశంలో మోదీ ప్రభుత్వం తమ వైఖరిని మార్చుకుందని ఆకస్మికంగా యూటర్న్ తీసుకుంది అని చెప్పటానికి తమ వద్ద సాక్ష్యాలు ఉన్నాయని కాంగ్రెస్ అధికార ప్రతినిధి జయరాం రమేష్ పేర్కొన్నారు. 2024 ఏప్రిల్ 28న జరిగిన ఒక టీవీ ఇంటర్వ్యూలో కుల గణనను డిమాండ్ చేస్తున్న వారంతా అర్బన్ నక్సలైట్ లు అని ప్రధాని నరేంద్ర మోదీ సంబోధించారని ఆయన పేర్కొన్నారు.

2021లో కులగణనను నిర్వహించబోమన్న బీజేపీ సర్కార్

కుల గణన పైన తమ మునుపటి నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ ఒత్తిడి నేపథ్యంలోనే ప్రధాని యూటర్న్ తీసుకున్నట్టుగా ఆయన తెలిపారు.ఇదే సమయంలో గతంలో సుప్రీంకోర్టులో కేంద్రం సమర్పించిన అఫిడవిట్ ను ప్రస్తావించారు. 2021లో కులగణనను నిర్వహించబోమని, ఇది తమ విధాన నిర్ణయమని బిజెపి పేర్కొందని, అప్పుడు పార్లమెంట్లో ప్రభుత్వ సమాధానంగా ఈ విషయాన్ని చెప్పారని జైరామ్ రమేష్ పేర్కొన్నారు.

సుప్రీం కోర్టులో కుల గణనకు వ్యతిరేకంగా కేంద్రం అఫిడవిట్

ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా కులగణనను ఆదేశించవద్దని సుప్రీంకోర్టును అభ్యర్థిస్తూ కేంద్రం అఫిడవిట్ కూడా దాఖలు చేసిందని, నాడు సుప్రీంకోర్టులో దాఖలు చేసిన అఫిడవిట్ ను ప్రస్తావించారు. ఈ రుజువు చాలదా.. కులగణన పైన కేంద్రం వైఖరిని స్పష్టం చేయడానికి అని ఆయన పేర్కొన్నారు.


ఇప్పుడు ఈ మార్పు ఎలానో ప్రజలకు చెప్తారా?

ఇదే సమయంలో ప్రధాని యూటర్న్ తీసుకున్నారని, ఈ ఆధారాలతో నైనా ఒప్పుకుంటారా అంటూ జైరామ్ రమేష్ ప్రశ్నించారు. ఇక కుల గణనపైన ఎస్సీ, ఎస్టీలనుతప్ప, మిగతా కులాలను లెక్కించ కూడదని విధానపరమైన నిర్ణయం తీసుకున్నట్టు మోడీ ప్రభుత్వం పార్లమెంటుకు తెలిపిందని, ఇదే విషయాన్ని సుప్రీంకోర్టులో కూడా అఫిడవిట్ దాఖలు చేసిందని పేర్కొని ప్రస్తుత ప్రభుత్వ విధానంలో మార్పుకు గల కారణాలను మోదీ ప్రజలకు వివరిస్తారా అంటూ జయరామ్ రమేష్ ప్రశ్నించారు.

కుల గణన క్రెడిట్ మనదే.. క్షేత్ర స్థాయిలోకి వెళ్ల చెప్పాలన్న కాంగ్రెస్

కేంద్రం తీసుకున్న కులగణన విధానం కాంగ్రెస్ పార్టీ ఒత్తిడితోనే జరిగిందని ఆ క్రెడిట్ కాంగ్రెస్ పార్టీకి, రాహుల్ గాంధీకి దక్కుతుందని రాష్ట్రవ్యాప్తంగా అసెంబ్లీ స్థాయిలో అన్ని నియోజకవర్గాలలో ర్యాలీలు నిర్వహించాలని కూడా కాంగ్రెస్ పార్టీ దేశంలోని అన్ని రాష్ట్రాల పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసింది. కులగణన నిర్ణయానికి బిజెపి వ్యతిరేకమని స్పష్టంగా ప్రజలకు అర్థమయ్యేలా తెలియజేయాలని పేర్కొంది. అన్ని ఆధారాలతో బీజేపీని ఇరకాటంలో పెట్టాలని భావిస్తోంది.

# రైతులకు చంద్రబాబు శుభవార్త.. ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ!




అమరావతి :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతాంగం అన్నదాత సుఖీభవ కోసం ఎదురుచూస్తుంది. ఇక ఇదే క్రమంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తాజాగా రైతులకు శుభవార్త చెప్పారు. ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభిస్తామని చంద్రబాబు వెల్లడించారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు పార్టీ కార్యవర్గంతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించిన చంద్రబాబు రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి కీలక విషయాలను వెల్లడించారు.

పార్టీ నేతలకు చంద్రబాబు కీలక ఆదేశాలు

జూన్ 12 కి కూటమి ప్రభుత్వానికి ఏడాది పూర్తవుతుందని ఇప్పటివరకు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలని చంద్రబాబు సూచించారు. కూటమి ప్రభుత్వం ఏ మంచి చేసిన ఓర్చుకోలేని వైసిపి నేతలు చౌకబారు విమర్శలు చేస్తున్నారని వాటిని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.

అన్నదాత సుఖీభవ అమలుకు ముహూర్తం ఫిక్స్

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో భాగంగా అన్నదాత సుఖీభవ పథకం అమలుకు ముహూర్తం ఖరారు చేసిన చంద్రబాబు ఇంకా ఎంతో కాలం నిరీక్షించాల్సిన అవసరం లేదని తాజా ప్రకటనతో స్పష్టం చేశారు. గతంలో ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి రైతు ఖాతాలో 20000 జమ చేస్తామని చెప్పిన చంద్రబాబు, ఇచ్చిన మాట ప్రకారం పథకం అమలుకు శ్రీకారం చుట్టారు.

మహానాడుపై చంద్రబాబు ఏమన్నారంటే

